క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం

గుడివాడరూరల్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం బుధవారం నుంచి మండలంలో ప్రారంభవుతుందని, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని లింగవరం గ్రామంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. బుధవారం ఉదయం 8.30 గంటలకు వలివర్తిపాడులోని అభయాంజనేయస్వామి గుడి దగ్గర నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి శేరీవేల్పూరు, సిద్ధాంతం, శేరీదింటకుర్రు గ్రామాల మీదుగా చౌటపల్లిలో ఎన్నికల ప్రచారం జరుగుతుందని తెలిపారు.

కళాపీఠం ప్రధాన కార్యదర్శిగా హేమంత్‌రెడ్డి



పామర్రు: ఘంటసాల, ఎన్టీఆర్ కళాపీఠం ప్రధాన కార్యదర్శిగా నందిపాటి హేమంత్ రెడ్డిని నియమించినట్లు కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ తెలిపారు. స్థానిక హితమ్ స్కూల్లో హేమంత్‌రెడ్డిని మంగళవారం కళాపీఠం ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాపీఠం ద్వారా నిర్వహించే అనేక సేవా కార్యక్రమాలలో హేమంత్‌రెడ్డి చురుగ్గా పాల్గొంటూ పీఠం అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కళాపీఠం సభ్యులు సాల్మన్ కొల్లాబత్తుల, కోటి పాండురంగారావు పాల్గొన్నారు.

రాము కుటుంబ సభ్యులకు పరామర్శ

పమిడిముక్కల: మండలంలోని అమీనపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు పోరంకి రాము తల్లి శేషమ్మ(70) మంగళవారం మృతి చెందారు. వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, పార్టీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, నాయకులు కాసాని శ్రీనివాసరావు అమీనపురం వెళ్లి శేషమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాము కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు ఎమ్మెల్యే కైలే ఎన్నికల ప్రచారం

పామర్రు: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచార జైత్ర యాత్ర నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం ఏడు గంటలకు పెదమద్దాలిలో, తొమ్మిది గంటలకు జమీగొల్వేపల్లిలో, 11.30 గంటలకు కొమరవోలులో ఎన్నికల ప్రచారం ఉంటుందని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు గాంధీ ఆశ్రమం, 4.30 గంటలకు చినకొమరవోలు, ఐదు గంటలకు అడ్డాడ, ఏడు గంటలకు ఐనంపూడి, 8.30 గంటలకు కొండాయపాలెంలో ప్రచారం ఉంటుందని తెలిపారు.

ఆశాజనకంగా మొక్కజొన్న దిగుబడులు



తోట్లవల్లూరు: మండలంలో మొక్కజొన్న దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఈ ఏడాది సుమారు 3,500 ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, పాములలంక, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, దేవరపల్లి, గురివిందపల్లి, ఐలూరు, తదితర గ్రామాల పరిధిలోని మెట్ట, మాగాణి, లంక భూముల్లో మొక్కజొన్న పైరు విస్తారంగా సాగైంది. వాతావరణం అనుకూలించటం, తెగుళ్ల ప్రభావం తక్కువగా ఉండటంతో ఈ ఏడాది దిగుబడులు ఆశించిన స్థాయిలో వస్తున్నట్లు రైతులు తెలిపారు. పంట కాలం పూర్తి కావటంతో మొక్కజొన్న కోత, నూర్పిడి పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఎకరానికి 35 నుంచి 45 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్వింటా మొక్కజొన్నకు మార్కెట్‌లో రూ. 2,100కు వ్యాపారులు కొనుగోలు చేస్తుండటంతో, మొక్కజొన్న సాగు లాభసాటిగా ఉందని రైతులు పేర్కొన్నారు.

ఎన్నికల వ్యయంపై అవగాహన

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులపై వివిధ పార్టీల అభ్యర్థులు, ఎన్నికల వ్యయ ఏజెంట్లకు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం అవగాహన కల్పించారు. నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు పి.కీర్తి నారాయణ అభ్యర్థుల ఖర్చుల నిర్వాహణ, ఇన్‌వాయిస్, ఓచర్ల పత్రాలు, అభ్యర్థుల బ్యాంకు ఖర్చుల నమోదు విషయాలను తెలిపారు. అనంతరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎస్ఏ రామన్ కైకలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంల స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. శిక్షణ కలెక్టర్ శ్రీపూజ, రిటర్నింగ్ అధికారి కె.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మరోసారి అవకాశం ఇవ్వాలి

ఎమ్మెల్యే కొడాలి నాని

నందివాడ: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కోరారు. మండలంలోని రుద్రపాక, గాజులపాడు, గోపాలపురం, బండివానిగూడెం ఉదయం పూట, పోలుకొండ, శంకరపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని గడప గడపకు నిర్వహించే ప్రచారం మంగళవారంతో 34వ రోజుకు చేరుకుంది. ముందుగా రుద్రపాక గ్రామంలో ఎమ్మెల్యేకు వైఎస్సార్ సీపీ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకుడంటే ప్రజల్లో నమ్మకం ఉండాలని, ఒక మాట చెప్తే చేస్తాడనే నమ్మకం ఆ నాయకుడిపై ఉండాలన్నారు. ఈ 58 నెలల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మీ అందరికీ సేవ చేశారన్నారు. 14ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు పెత్తందారీల పక్కన ఉన్నాడన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో జగన్‌కు ఫ్యాను గుర్తుపై ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయన్నారు. చంద్రబాబుకు వేస్తే పథకాలు ముగింపేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ సభ్యురాలు కందుల దుర్గాకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు గుత్తా కృష్ణబాబు, బేతపూడి నవరత్నరాజు, ఎంపీటీసీ సభ్యులు గుత్తా చిన్ని, ఎండ రాము, గుజ్జుల చైతన్యకృష్ణ, నాయకులు చిట్టిబాబు, రవీంద్ర, తోట సతీష్, మానేపల్లి నాని, చింతగుంట తాతాబ్బాయి, రమేష్, మహేష్, కందుల నాగరాజు, తోట నాగరాజు, నల్లయ్య, గిరిబాబాయిలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కొడాలి నానితో పాటు నడుస్తున్న వృద్ధురాలు



ఎమ్మెల్యే కొడాలి నానికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

టీడీపీకి ఓటేస్తే సంక్షేమానికి చెల్లుచీటీ

వెంట్రప్రగడ(పెదపారుపూడి): రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేస్తే ఇప్పటి వరకు పేదలకు అందుతున్న సంక్షేమానికి ఆశలు వదులుకోవాల్సి ఉంటుందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ, వానపాముల, కొర్నిపాడు, రావులపాడు, పాములపాడు, దూళ్లవానిగూడెం, జమిదింటకుర్రు తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెంట్రప్రగడ గ్రామంలో ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంట్రప్రగడ గ్రామంలో గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా సుమారు 530 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వానపాముల గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున వచ్చి ఎమ్మెల్యేకు పూలతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు మాటలు నమ్మితే నట్టేట ముంచేస్తాడన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలంటే రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, ఎంపీపీ గోగం సురేష్, జిల్లా కార్యదర్శి మూల్పూరి హరీష, సర్పంచ్‌లు అప్పికట్ల అశాజ్యోతి, పాతూరి రమేష్, డి.లోకేశ్వరీ, ప్రత్తిపాటి హర్షవర్ధన్, నాగదేశి సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ గోళ్ల సోమేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ దొండపాటి రాంబాబు, నాయకులు వరప్రసాద్, జానకరామయ్య, అరవింద్, డేవిడ్‌రాజు, కోటేశ్వరరావు, శ్రీధర్, చంద్రశేఖర్, నాగార్జున, స్వామి, వెంకన్న పాల్గొన్నారు.



వెంట్రప్రగడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అభ్యర్థి డీఎన్నార్

కలిదిండి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చిన ఎన్నికల హామీలు, చేసిన అభివృద్ధిని చూసి ప్రజలంతా వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోరారు. లోడిదలంక, పడమటిపాలెం గ్రామాల్లో మంగళవారం ఆయన 44వ రోజు ప్రజా ఆశీర్వాద యాత్ర నాయకులతో కలిసి నిర్వహించారు. డీఎన్నార్‌కు మహిళలు నీరాజనాలు పలికారు. మే 13న నిర్వహించే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తమపై అసభ్యకర వీడియోలు తీసి దుష్ప్రచారం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. తమ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి బెదిరిస్తున్నారని ప్రతిపక్ష నేత హడావిడి చేస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల సమయంలో కులాలు, మతాలు కుటుంబాలలో చిచ్చు పెట్టి, ఫేక్ వీడియోలు చేయిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, బీసీ నాయకులు కోమటి విష్ణు, పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచ్ సాన మీనా సరస్వతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు చిట్టూరి వెంకటేశ్వరరావు, చిట్టూరి వాసు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పాము రవి కుమార్, కలిదిండి ఎంపీటీసీ సభ్యుడు నీలి సుమన్, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, అంకెం నరసయ్య, వద్లాని పార్థసారథి, ఏఎంసీ మాజీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, నాయకులు, కార్యకర్తలు, అభిమానలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

సమన్వయంతో సమరం చేద్దాం

ఎమ్మెల్సీ జయమంగళ

ముదినేపల్లి రూరల్ : సార్వత్రిక ఎన్నికలను పార్టీ శ్రేణులంతా సమన్వయంతో సమరం చేద్దామని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్ అన్నారు. ముదినేపల్లి మండలం గురజలో వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ గత చరిత్ర నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలిసిందేనని గుర్తుచేశారు. అవకాశవాద రాజకీయాలకు పాల్పడే కామినేని పదేళ్లుగా ప్రజలకు కన్పించకుండా పోయి ఇప్పుడు బీజేపీ తరపున పోటీ చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నారని విమర్శించారు. టీడీపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలియదన్నారు. ఇలాంటి మహేష్‌యాదవ్, కామినేని శ్రీనివాస్‌ను నియోజకవర్గాల నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీకి ఘనవిజయాన్ని అందించి జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావడానికి పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. పార్టీ నాయకుడు బీవీ రావు మాట్లాడుతూ కూటమి నేతల మాటలు నమ్మి ప్రజలు మోసపోకుండా పార్టీ శ్రేణులు చైతన్యవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర స్థాయి బీసీ నాయకులు పోసిన చెంచురామారావు, కోమటి విష్ణువర్ధన్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు రాచూరి రాధా, చొప్పర్ల సునీత, సర్పంచ్ మంచాల సరస్వతి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, సొసైటీ అధ్యక్షుడు మేడూరి వెంకటేశ్వరరావు, నాయకులు మరీదు వసంతరావు, పుట్టి సుబ్బారావు, కూనపురెడ్డి సత్యనారాయణ, బత్తిన కిషోర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జయమంగళ

పోలింగ్ కేంద్రాల పరిశీలన



మండవల్లి: మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు ఎస్ఏ రామన్ మంగళవారం పరిశీలించారు. కొవ్వాడలంక 10, 11 పోలింగ్ కేంద్రాలు, దెయ్యంపాడులో 12, 13, 14 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను రామన్ పరిశీలించారు. విభిన్న ప్రతిభావంతులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ర్యాంపును పరిశీలించారు. పోలింగ్ రోజున ఓటర్లకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. రామన్ వెంట కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.భాస్కర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ తదితరులు ఉన్నారు.

6న సాహు మహరాజ్ వర్ధంతి

మండవల్లి: ఛత్రపతి సాహు మహరాజ్ 102వ వర్ధంతి ఈ నెల ఆరో తేదీన అన్ని గ్రామాల్లో నిర్వహించాలని సామాజిక కార్యకర్త ఎల్ఎస్ భాస్కరరావు, అంబేడ్కర్ అసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు కె.శాంతరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి

–ఎంపీపీ కొండేటి ఇందిర



మొవ్వ: సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చిన ప్రతి అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకుని పునరావృతం కాకుండా చూసుకోవాలని ఎంపీపీ కొండేటి ఇందిర పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చిన అంశాలు సంబంధిత అధికారులు వచ్చే సమావేశం నాటికి నివృత్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, ఎంపీడీఓ చంద్రశేఖర్‌తో పాటు పలు గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



మండవల్లి: స్థానిక అంగన్‌వాడీ సెంటర్–5లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న చిన్నారులకు సీడీపీఓ లావణ్య చేతులమీదుగా ప్రీ స్కూల్ సర్టిఫికెట్లు అందజేశారు. సూపర్‌వైజర్ నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు జయలక్ష్మి, సరస్వతి, ఉమాదేవి, సుధారాణి, శ్రీదేవి, నాగలక్ష్మి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతు తెలపండి



పామర్రులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సోదరుడు జగదీష్ సతీమణి అమృత



మొవ్వ పెదముత్తేవిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ సోదరి అనిత

పామర్రు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పెద్ద ఎత్తున మద్దతు తెలిపాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరుడు కైలే జగదీష్ సతీమణి అమృత పేర్కొన్నారు. పామర్రులోని అరండాల్‌పేటలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖర్‌రావును, పామర్రు ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించుకునేందుకు అందరూ ఫ్యాను గుర్తుపై తమ అమూల్యమైన రెండు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆర్బీకే మండల అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు టీ శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, మండల సమాఖ్య అధ్యక్షురాలు ధనాల కృపావతి, నాయకులు అప్పిరెడ్డి, ఎం.సుబ్రమణ్యం, కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, దివ్య, శ్రీలక్ష్మి, రత్నకుమారి, శ్రీహరి, హుస్సేన్, ఎస్.సుబ్రమణ్యం, అశోక్ పాల్గొన్నారు.

పెదముత్తేవిలో..

పెదముత్తేవి(మొవ్వ): పేదలకు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో మేలు జరగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మొవ్వ మండలం పెదముత్తేవిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన సింహాద్రి చంద్రశేఖర రావు, కైలే అనిల్‌కుమార్‌కు తమ ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, పార్టీ మండలాధ్యక్షురాలు రాజులపాటి పార్వతి, నాయకుడు కాకార్ల శివకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలవరంలో..

పోలవరం(పామర్రు): రానున్న ఎన్నికల్లో ప్రజలు అందరూ జగనన్న అందించిన సంక్షేమ పాలనే మళ్లీ కావాలని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సతీమణి కైలే హేమలీనా అన్నారు. మండలంలోని పోలవరంలో మంగళవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోను తెలియజేస్తూ వాటిని అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా హేమలీనా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావును, పామర్రు ఎమ్మెల్యేగా కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించేలా ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లను వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు స్వరూపరాణి, సర్పంచ్ మట్టా శ్రీలక్ష్మి, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పెయ్యల రాజు, మాట్టా పూర్ణచంద్రరరావు, వెన్నా కుటుంబ రావు, వాసుదేవరావు, వీరబాబు, పాల్గొన్నారు.



పోలవరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సతీమణి హేమలీనా

జగనన్నతోనే అన్నివర్గాలకు మేలు



ముదినేపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దూలం స్వాతి, నాయకులు



పోతుమర్రులో అభివృద్ధిని వివరిస్తున్న శ్రీఅనుపమ, నాయకులు

ముదినేపల్లి రూరల్ : వైఎస్సార్ పీపీ అధినేత జగనన్నతోనే అన్నివర్గాల ప్రజల సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. గుడ్‌మార్నింగ్ ముదినేపల్లి కార్యక్రమంలో భాగంగా స్థానిక బంటుమిల్లి రోడ్డు, ఆటోనగర్‌లో వారు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పథకాలు కొనసాగాలంటే జగనన్నే తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌లకు ఘనవిజయం చేకూర్చాలని కోరారు. పార్టీ నాయకులకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి పార్టీకి మద్దతు తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైస్ ఎంపీపీలు రాచూరి రాధా, చొప్పర్ల సునీత, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, ఎంపీటీసీల సభ్యులు మరీదు నాగయ్య, జంపన కోటయ్య, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పథకాలు ఇచ్చినవారికే ఓటేయండి

కలిదిండి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు శ్రీఅనుపమ కోరారు. పోతుమర్రు గ్రామంలో మంగళవారం ఆమె పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీఅనుపమ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా, నేరుగా లబ్ధిదారుల ఖాతాకు డీబీటీ ద్వారా నిధులు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వివరించారు. జగనన్న ఆశీస్సులతో పోటీలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, దూలం నాగేశ్వరరావులను ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేయండి

కైకలూరు: సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాను గుర్తుకే వేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి వీరాకుమారి కోరారు. భుజబలపట్నం గ్రామంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడంటే చేస్తాడనే నమ్మకం రాష్ట్ర ప్రజలకు ఉందన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి డీఎన్నార్ చేశారని వివరించారు. ఎమ్మెల్యేగా డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు సయ్యపురాజు గుర్రాజు, గురజాల వేణు, సోమల శ్యామ్‌సుందర్, పెన్మెత్స సూర్యనారాయణరాజు, ముదునూరి రవిరాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



భుజబలపట్నం గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి

అధ్యాపకురాలు సాయిధాత్రికి డాక్టరేట్

గుడ్లవల్లేరు: స్థానిక వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీ అధ్యాపకురాలు ఎ.సాయిధాత్రి విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను అందుకున్నారు. ఆమెను మంగళవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు అభినందించారు. 'నోవెల్ ఎనలిటికల్ మెథడ్స్ ఫర్ ఎస్టిమేషన్ ఆఫ్ సెలక్టడ్ యాంటీ హైపర్ లిపిడమిక్ డ్రగ్స్' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించినందుకు డాక్టర్ సాయిధాత్రికి పట్టాను అందించారని ప్రిన్సిపాల్ చెప్పారు. కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణరావు, సహ కార్యదర్శి రామకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ ఎస్‌కే అమీనాబీ, డాక్టర్ పి.రవీష, డాక్టర్ టి.ప్రశాంతి, డాక్టర్ బి.మోహన్‌గాంధీ, డాక్టర్ బాలకృష్ణ, బి.సత్యశ్రీ, టి.శ్రావణి, వి.ఎల్.వినోద్‌కుమార్, కె.పరిమళ, డాక్టర్ వి.రజని అభినందించారు.



డాక్టర్ సాయిధాత్రిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ లక్ష్మణరావు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నాయకులకు కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కొడాలి నాని

నందివాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేస్తే చేసిన మంచి ఇలాగే కొనసాగుతుందని, అదే చంద్రబాబుకు వేస్తే మంచి పథకాలు అన్నీ ముగిసిపోతాయని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. కృష్ణాజిల్లా నందివాడ మండలం కుదరవల్లిలో ప్రచారం చేస్తున్న సమయంలో గుడ్లవల్లేరు మండలం పసుమొట్లవానిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, గౌడ యువత 50 మంది కొడాలి నాని సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరేందుకు రాగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు చేశారు. జిల్లాలోని పలు మూలల నుంచి భక్తులు ఆలయానికి వచ్చారు. స్వామివారి పుట్టలో పాలు పోసి నైవేద్యాలు తయారుచేసి స్వామికి సమర్పించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించగా, ఏర్పాట్లను సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.